సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- అదనపు ఎస్పీ రాములు
- పాతబ జ్‌ల్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

జడ్చర్ల, డిసెంబర్ 22 : సైబర్ క్రైం మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను ఇతరులకు ఇవ్వరాదని మహబూ బ్‌నగర్ అదనపు ఎస్పీ రాములు అన్నారు. ఆదివారం జడ్చర్ల మున్సిపాలి టీలోని పాతబ జార్‌లోని బొడ్రాయి, చావిడి, పాతబస్టాండ్ ప్రాంతాల్లో ఆదివారం జడ్చర్ల సీఐ ఆది డ్డి, పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బృందాలుగా ఏర్పడి కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహనాల లైసెన్స్‌లను పరిశీలించారు, ఎలాంటి పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, గుట్కాలు ఇతర మాదకద్రవ్యాలు ఉన్నాయా అనే వాటిపై తని ఖీలు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 34 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను ఇవ్వరాదని తెలిపారు. చిన్న పిల్లలకు ఫోన్లను ఇవ్వరాదని, ఇతర యాప్‌లను ఓపెన్ చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్‌చేసి మీ బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేయించాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులకు అద్దెలకు ఇండ్లు ఇచ్చే సమయంలో వారి ఆధార్‌కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని, పూర్తి వివరాలను తెలుసుకున్నాకే అద్దెకు ఇవ్వాలని సూచించారు. చట్టవ్య తిరేకంగా వ్యవ హరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ రమణా డ్డి, సీఐ ఆది డ్డి, సీఐలు, 20 మంది ఎస్సైలు, 100మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న ఏఎస్పీ రాములు

విద్యాలయాల్లో ప్రతి ఆదివారం శ్రమదానం

- మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి

శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 22 : విద్యాలయాల్లో ఇక నుంచి ప్రతి ఆదివారం శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూ బ్‌నగర్ ఎంవీఎస్ జూనియర్ కళాశాల సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆక స్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పరిసరాల్లో అపరిశుభ్రంగా ఉండటంతో శ్రమ దానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక విద్యాలయంలో శ్రమ దానం చేస్తామని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం మీద దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. డిగ్రీ, పీజీలో కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడుతారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహంలో తక్షణ అవసరాలతోపాటు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందించాలని హాస్టల్ వార్డెన్ కృష్ణమో హన్ కోరారు. విద్యార్థుల పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల జాబితాను అందించారు. ముడా చైర్మన్ లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి..

పాల మూరు, డిసెంబర్ 22 : జిల్లా కేంద్రంలోని కలువరి ఎంబీసీ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రేమ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎంబీసీ చర్చి చైర్మన్ వరప్రసాద్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, అడిషనల్ ఎస్పీ రాములు, ఆర్డీవో నవీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవార్డులు..

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 22 : కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్య అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమి నెంట్ టీచర్స్ అవార్డు-2024 కార్య క్రమానికి ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని 17 మండ లాల నుంచి ఒక్కో ఉత్తమ ఉపా ధ్యా యుడిని ఎంపిక చేసి ఎమినెంట్ టీచర్స్ అవార్డ్‌ను అందజేశారు.

ఆర్ఎన్ఆర్ ధాన్యం ధర రూ.2,758

నవాబ్‌పేట మార్కెట్‌కు భారీగా వచ్చిన ఆర్ఎన్ఆర్ ధాన్యం

నవా బ్‌పేట, డిసెంబర్ 22 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యానికి క్వింటాకు గరిష్టంగా 2,758 ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. ఒక్కరోజే 20,906 బస్తాల ధాన్యం వచ్చినట్లు తెలిపారు. ఆర్ఎన్ఆర్ ధాన్యానికి కనిష్టంగా రూ.2129 ధర ఉండగా, దొడ్డు రకం హంసకు గరిష్టంగా రూ.2,238, కనిష్టంగా రూ.2,160 ధర లభించినట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న క్వింటాకు గరిష్టంగా రూ.2,412, కనిష్టంగా రూ.2,152 ధర పలికినట్లు తెలిపారు. మార్కెట్‌కు భారీగా ధన్యాం వచ్చినట్లు వెల్లడించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

జడ్చర్లలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 22 : జడ్చర్లలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి హాజరయ్యారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్, నిత్యానందం, వెంకటేశం తదితరులున్నారు.

PUBLIC NOTICE

This is to inform to the public in general that my client Syed Ghouse Mohiuddin S/o Syed Afzaludin lost his Original link Regd. Sale Deed Doc No. 5314/2001, Date 27-9-2001(Link Document) while Missing Shifting the house on 18-12-2024 which belongs to in the name of Smt.Zulekha Khanam. The Document pertains to plot No.52 in block No.18 old new block No.19 Ext.329 Sq.Yards of Venkateshwara colony Shadnagar town, My client has made search for the same and made a police complaint through Meeseva to P.S bearing missing certificate No. 15201812241142281886 on 21-12-2024 police one Town P.S Mahabubnagar, on that they made search for the same but invain,and issued final missing certificate to that effect to my client.If any person found the above said Regd. Sale Deed inform me or to my client and hand it over the same.

LAKSHMI KANTH RAO, Advocate
Mahabubnagar. Cell: 9963496602

తూనికల కొలతల అధికారుల తనిఖీలు

దేవరకద్రలో తనిఖీలు చేస్తున్న అధికారులు

దేవరకద్ర, డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని వివిధ వ్యాపార దుకాణాల్లో ఆదివారం జిల్లా తూనికల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తూనికల శాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తూనికల శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వ హించి కాంటాలకు ముద్రలు వేయడం జరు గుతుందన్నారు. కొను గోలు దారులకు తూకంలో మోసాలు జరిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112

NT-337306

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గుప్తనిధుల కోసం తవ్వకాలు?

మరికల్, డిసెంబర్ 22 : మరికల్ మండలంలోని రాకొండలో గుప్తని ధుల కోసం దుండగులు తవ్వకాలు చేప ట్టారు. గ్రామానికి చెందిన రెడ్డి సువర్ణ తన కుమారుడి వివాహం ఈనెల 11వ తేదీన జరి పించింది. కుమారుడు, కోడలుతో అత్తారింటికి వెళ్లారు. వ్యవసాయ పొలాంలో ఉన్న ఇంట్లో రెండు రోజుల నుంచి దుండ గులు తవ్వకాలు చేపట్టి మట్టిని బయటకు పార బోశారు. విషయాన్ని గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తెలుపగా, వారు వెళ్లి చూడగా సామగ్రి చల్లా చెదురుగా పడి ఉండడమే కాకుండా భారీ గుంతను తవ్వడంతో ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి సంతాపం

ఖాజామైనొద్దీన్(ఫైల్)

నవాబ్‌పేట, డిసెంబర్ 22 : మండలంలోని యన్మన్‌గండ్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎండీ ఖాజా మైనొద్దీన్ ఆదివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతిచెందాడు. ఖాజా మైనొద్దీన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. హైదరాబా డ్‌లోని ఓ ప్రైవేట్ దవా ఖానలో చికిత్స పొందుతూ మృతిచెం దాడు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. అనంతరం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా పనిచేశారు. ఖాజామైనొద్దీన్ మృతిపై పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, వివిధ కులసంఘాల నాయకులు సానుభూతి తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నివాళులర్పించిన నాయకులు

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), డిసెంబర్ 22 : కౌకుంట్ల మండలం ఇప్రంపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త అశోక్‌కుమార్(44) శనివారం రాత్రి 8గంటలకు గుండెపోటుతో మర ణించాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందుగౌడ్, జెట్టి నర్సింహా డ్డి ఆదివారం మండల నాయకులతో కలిసి అశోక్‌కుమార్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు అంతిమ సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు శివరాజు, ఎంపీటీసీల సంఘం మాజీ మండలాధ్య క్షుడు కిష్టన్న, మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు జహంగీర్ పాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

గురు స్పందన పురస్కార అవార్డు

అవార్డును అందుకుంటున్న రవీందర్‌నాయక్

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 22 : గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్‌నాయక్‌కు గురు స్పందన అవార్డు వరించింది. ఆదివారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు శమీల్ డ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జడ్చర్లలో నిరసన చేపడుతున్న జడ్చర్ల మున్సిపల్ కార్మికులు

జడ్చర్ల, డిసెంబర్ 22 : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం కార్మికులు జడ్చర్లలో నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 21వ తేదీన ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమం ఉండటంతో పోలీసులు వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై నిరసన చేపట్టారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మి నెంట్ చేయాలని, రూ.26వేల వేతనంఅమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో కృష్ణ, మహేశ్, కేశవులు, అరుణ్‌కుమార్, రాజు, అంజమ్మ, దేవమ్మ, శ్యామల పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

నారాయణపేట టౌన్, డిసెంబర్ 22 : బాలికలు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రిన్సిపాల్ యాదమ్మ సూచించారు. వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తగస్వర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులతో పట్ట ణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులకు 10రో జులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. ఆదివారం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదమ్మ మాట్లాడుతూ 10రో జులుగా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ఆకలింపు చేసుకొని నిత్య జీవితంలో అమలు చేయాలన్నారు. సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులు ప్రిన్సిపాల్ చంద్రకళ

మక్తల్, డిసెంబర్ 22 : సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు మక్తల్ గురు కుల విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు. ఆదివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లా డారు. జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 27 నుంచి వచ్చే జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, మహేశ్వరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

సీఎం కప్ పోటీలకు ఎంపిక..

కృష్ణ, డిసెంబర్ 22 : సీఎం కప్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మండలంలోని ముడుమాల పాఠశాల విద్యార్థి పరు శాములు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థిని ట్రైనీ కలెక్టర్ గరిమనరుల ఆదివారం అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ గోపాలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

బ్రహ్మణ వీధిలో మెరం మెస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోస్గి, డిసెంబర్ 22 : మున్సిపాలిటీ పరి ధిలోని 9వ వార్డు బ్రహ్మణ వీధిలో ఉన్న రోడ్డు సమస్యను పలుమార్లు మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేక పోవడంతో బీఆర్ఎస్ నాయకుడు వెంకట్ నర్సింహులు స్పందించి జేసీబీ, ట్రాక్టర్ సాయంతో ఆదివారం గుంతలను పూడ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యాదవ కమిటీ ఎన్నిక

నారాయ ణపేట/రూరల్, డిసెంబర్ 22 : అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నూతన కమి టీ జిల్లా కన్వీనర్ తిరుపతి అధ్యక్షతన ఆదివారం ఎన్నుకున్నారు. అఖిల భారత జాతీయ ఉపాధ్యక్షుడు రమేశ్‌బాబు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంక టనర్సయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘువీర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలప్ప, ప్రధాన కార్యదర్శిగా చెన్నప్పయాదవ్, ఉపాధ్యక్షులుగా శశికాంత్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, నగేశ్‌యాదవ్, రఘుయాదవ్, కోశా ధికారిగా గోపాల్‌యాదవ్, కార్యదర్శులుగా అంజియాదవ్, నరసింహయాదవ్, హన్మంతుయాదవ్, రాముయాదవ్, మల్లే శ్‌యాదవ్‌తోపాటు యువత అధ్యక్షుడిగా రాజేశ్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పలువురు అభినందించి సన్మానించారు.

28న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

నారాయణపేట రూరల్, డిసెంబర్ 22 : జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ఈనెల 28, 29 తేదీల్లో జిల్లా స్థాయి బాలవిజ్ఞాన ప్రదర్శనలు, ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, అన్ని మేనేజ్‌మెంట్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాళ్లు తమ పాఠశాలల్లో విద్యార్థులను సిద్ధం చేయాలని డీఈవో తెలిపారు. 6,7,8 తరగతులు జూనియర్ విభాగంలో ప్రతి పాఠశాల నుంచి ఒక విద్యార్థి, ఒకగైడ్ టీచర్ పాల్గొనాలని, 9,10తరగ తులు సీనియర్ విభాగంలో వివిధ విభాగాల్లో ప్రతి పాఠశాల నుంచి రెండు ప్రాజెక్టులు ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు గైడ్ టీచర్లు పాల్గొనాలన్నారు. వీటితోపాటు 2023-24లో ఎంపికైన 18 ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనను కూడా ఇందులో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాశ్ 9440167947 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

ఊట్కూర్, డిసెంబర్ 22 : స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక శ్రీరాంనగర్‌లో ఆదివారం ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్య క్రమంలో మేము సైతం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్, ఉపా ధ్యాయులు నర్సింగప్ప, అశోక్, గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివయ్యకు కిసాన్ సేవా రత్న అవార్డు

కిసాన్ సేవా రత్న అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ సదాశివయ్య

జడ్చర్ల, డిసెంబర్ 22 : జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పనిచేస్తున్న వృక్షశాస్త్ర అసో సియేట్ ప్రొఫెసర్ సదా శివయ్యకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంయుక్త ఆధ్వర్యంలో కిసాన్ సేవారత్న అవార్డులను అందజేయడం జరిగింది. ఆదివారం యాదగిరి గుట్టలో ఏర్పాటు చేసిన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సద స్సులో సదా శివయ్యకు కిసాన్ సేవా రత్న ఆవార్డును ప్రదానం చేశారు. జడ్చర్ల డిగ్రీ కళాశాల ఆవర ణలో ఏర్పాటు చేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను పూర్తిస్థాయిలో సేంద్రీయపద్ధతిలో మొక్కలను పెంచి గార్డెన్‌ను అభివృద్ధి చేసినందుకు గానూ ఈ అవార్డు ప్రక టించినట్లు నిర్వాహకులు తెలిపారు. సదాశివయ్య వృక్ష శాస్త్రంలో చేసిన సేవలు, సేంద్రీయపద్ధతిలో గార్డెన్ పెంచడం అభినందనీయమని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్నా రాజేందర్ డ్డి అభినందించారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

మాగనూరు, డిసెంబర్ 23 : డీటీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర ఆదివారం ప్రక టనలో పేర్కొన్నారు. మండ లాధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా స్పందన, ఉపాధ్య క్షుడిగా అమ్మన్న, సహాయ కార్యదర్శిగా శిరీషను ఎన్నుకున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న సమ్మె

నారాయణపేట టౌన్, డిసెంబర్ 22 : పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యో గులు చేపడు తున్న సమ్మె 11వ రోజు ఆదివారం కొనసా గింది. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరిం చకొని సమ్మె శిబిరంలో శ్రీనివాస రామానుజన్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉద్యో గులు మాట్లాడుతూ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయ, శాలిని, గౌరమ్మ, మహేశ్వరి, శివకుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట పట్టణంలోని ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

నారాయణపేట, డిసెంబర్ 22 : ప్రజల ఆరోగ్యం కాపాడ టంలో అహర్నిశ లు పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు రూ.18వేలు ఇచ్చేదాకా పోరాటం ఆగదని యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. ఆశ కార్యకర్తల రాష్ట్ర బస్సు జాత ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్నది. బస్సు జాతకు జిల్లాలోని ఆశ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బోనమెత్తి తమ సమస్యలు, గోడును ప్రభుత్వం వినాలని బతుకమ్మ ఆడారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం పట్టణంలోని ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభలో జయలక్ష్మి మాట్లా డారు. ఆశలతో టార్గెట్లు పెట్టి పనులు చేయిం చడం, శ్రమ దోపిడీకి గురిచేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్దాక్షిణ్యంగా వ్యవహరి స్తున్నాయన్నారు. బడా బాబులకు లక్షల కోట్ల రాయితీలు కల్పిస్తూ ఉపాధి, విద్య, వైద్యం, ప్రజలకు అందే మౌలిక వస తులపై కోత విధిస్తున్నాయన్నారు. అనంతరం ఇటీవల మర ణించిన ఆశ కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగమణి, కోశాధికారి సునీత, జిల్లా అధ్యక్షురాలు బాలమణి, సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు వెంకట్రామి డ్డి, కార్యదర్శి బాల్‌రాం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించాలి..

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 22 : ప్రజల ఆరోగ్యానికి మూల స్తంభంగా నిలిచిన ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వీడని పక్షంలో ఆందో ళ మరింత ఉధృతం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు దీప్లానాయక్ అధ్య క్షత వహిస్తూ నిర్వ హించిన బహిరంగ సభలో మాట్లాడారు. అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిం చ పోతే అసెంబ్లీ ముట్టడి వైఖ సిద్ధమేనని అన్నారు. కార్య క్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు రాములు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురు మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, బస్సు జాత బృందం బాలామణి, పద్మ, సాధన, గంగామణి, నీలా డ్డి, సునీత, చంద్రకాంత్, రాజ్‌కుమార్, యాదమ్మ, సావిత్రి, సుగుణ, భాగ్య, సునీత, వెంక టమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.